## చెడుగుడి : చెండాట

" చెడుగుడి " నే పట్నవాసంలో " కబాడీ " అంటారు. చెండాట అంటే కాలిబంతి ఆట అనుకొనేరు గనుక—కాదు—రెండు రాళ్ళమీదనో, ఇటుకలమీదనో, అడ్డంగాపెట్టిన కర్రను ఒక గుడ్డ బంతితో కొట్టడం. ఈ రెండు ఆటలు అంటే నేను చాలా ప్రియపడతాను, ఆ పల్లెటూరులో ఆడాను కాబట్టి, ఆ చెరువు గట్టున ఆడాను కాబట్టి ఒక పదిరోజులు ఆడాను కాబట్టి.

అందఱు బ్రాహ్మణ చిన్నవాళ్ళు. అప్పట్లో ఆడినవాళ్ల నన్నొక గౌరవంతో చూచేవారు. నేను పట్నవాసంలో అప్పటికే బి. ఎ. చదువుతూ వుండేవాణ్ని కావడంచేతకాబోలు. అయితే సరదాకూడాను అంతమంది తోటివాళ్ళచే మెప్పునుగంటూ ఆడ్డం !

దసరాకు మా మామగారు తీసుకువెళ్ళారు నన్ను ఆవూరు, తను వుండేవూరు అదేనని. ఇంటికి వెళ్లేసరికి నా భార్య పండగ ముస్తాబై తన తల్లి చాటున ఒదిగివుంది. చిన్నపిల్ల నా భార్య. అది చిన్నపిల్ల కావడంచేత నేను అత్తవారియింటికి ఏ మధ్యాహ్న భోజనానికో ఏ ఫలాహారానికో వెళ్ళేవాణ్ణి. మిగతాకాలం వీధిలోను చెరువుగట్టున ఆకాశంక్రిందనా గడిపేవాణ్ణి.

చెరువుగట్టున కుఱ్ఱకారు ఆడేవాళ్లు. అంతా బ్రాహ్మణ చిన్నవాళ్ళు. ఆ వూరే అసలు అంతా బ్రాహ్మణ్యం. అందులోను ఆ చెరువుగట్టున ఊరికుత్తరంగావున్న చెరువుగట్టున ఆడేవాళ్ళు అంతా బ్రాహ్మణకుమారులు.

బ్రాహ్మణకుమారులని వాళ్ళేం నీరసంగా వుండేవారు కాదు. ఒక్కొక్కడు మా జట్టీలా గుండేవాడు. ఇంగ్లీషుచదువు రాదుకాని అందఱూ సంస్కృతం పంచకావ్యాలు చదివి

నాగలిపట్టిన వాళ్ళే. ఊడుపులయి వాళ్ళు ఆడారుఅంటే ఇక చెప్పక్కఅలేదు. బల్‌చెల్, చెండాట, కొక్కు, గూటీబిళ్ళ యిలాంటివి, ఊరుచివర చెరువుగట్టున సందడిగా ఆడేవారు, వారు ఆ ఊరికి ఒక భాగ్యము.

ఆ చెరువుగట్టున ఒక శివాలయంవుంది. చెరువులో రెల్లుతో సహా నీరుండేది. శివుడు సాయం సంధ్యా నృత్యము చేసేవాడు మేమంతా కాళ్ళు కడుక్కొని ఆ దేవాలయంలోకి వెళ్ళేసరికి.

రెండురోజులు చూసింది నా భార్య ఆ అడ్డం, ఆ అడ్డం ఆ సొగసూ, ఆ ఇదీ. వాళ్ళగుమ్మంలో కనబడుతుంది ఆ చెరువు గట్టు. ఆ ఊరొక పల్లెటూరుకావడంచేత నా భార్య చిన్నపిల్లయినా ఎదిగిన పిల్లలా మాట్లాడింది నాతో ఆ రెండురోజులకే సిగ్గువిడచి "మీరూ ఈ ఆటలు ఆడతారా ?" అని. "ఏమి ! చెడుగుడి, చెండాట ఆడకూడదా ? ఎవరుపడితే వాళ్ళే ఆడొచ్చు" అంటూ వీధిగుమ్మం మెట్లు ఎక్కాను. "అందుక్కాదు అబ్బాయీ ! అమ్మాయి అంటూవున్నది. ఈ పల్లెటూరి ఆటలు మీరూ ఆడతారా ?" అని దానివూహ అంటూ మా అత్తగారు తన పిల్లను లోపలకు తీసుకువెళ్ళింది. అప్పటికప్పుడే ఒక ఇరవై మంది పిల్లకాయలు నన్ను ముట్టడించి "రాండి ! ఇంకా ఆడదాము" అంటూ కవ్వించారు.

అంతా నా జట్టు పిల్లకాయలు. నాకు అదోవేడుకై మళ్ళీ వెళ్ళాను చెరువుగట్టుకు వాళ్ళతో. మళ్ళీ ఆడాను చెండాట చెడుగుడు. ఆ పండగ పదిరోజులు అదేపని. ఆ ఆటలే సరదా అనిపించాయి అప్పట్లో. మఱుచటిసంవత్సరం మళ్ళీ ఆ ఆటలు

లేవు. ఆ పిల్లకాయలు లేరు. దేవుడుగుడి అలాగేవుంది. చెరువులో తెల్లుగడ్డినీరు అలాగేవుంది. చెరువుగట్టున ఒక నున్నని వరి కళ్ళంవుంది.

నేనూ తిరిగి చూస్తిగదా చిన్నపిల్లలంతా ఎదిగినట్టు గోచరించారు. కాని ఆ ఆటలల్లాగే నిలచివున్నాయి.

.... .... .... .... ....

## గంటల బళ్లు

నేవ్రాస్తూవున్నది ఏ ముప్పయ్యేళ్ళనాటి మాటో! బస్సులులేని రోజులు. కార్లు సకృత. పల్లెటూరుకు పల్లెటూరుకు నడకమీదగాని, బండ్లమీదగాని వెళ్ళేవారు. అందులోను మెరకపూళ్ళు అవి అయితే మోటబళ్ళే మార్గం. రైలుగట్టు ఒక కొన్ని గ్రామాలను కొన్ని పట్నాలను కలిపింది కాని మిగతా గ్రామాలన్ని రైలెఱుగనివే! అలా అని ఆ గ్రామాలు సంస్కృతిలోను. వ్యవసాయంలోను ఏమీ తీసిపోయేవికావు. పట్నవాసపు టుద్యోగస్థులుకూడా సదుపాయంకోసం పల్లెటూళ్ళంటే కమానువెళ్ళేవారు. వారికి మేనాసవారీలు ఏర్పాటుచేసేవారు. ఒక్కొక్కప్పుడు రెండెడ్లబండిలో గడుకొయ్యఎత్తున వట్టిగడ్డిపఱచి, అందుమీద కంబళీయో పరుపో వేసి రెండుపెక్కాలు పడేసేవారు. ఎడ్ల కొమ్ములకు ఇత్తడి తొడుగులుండేవి. వాటి మెడలలో గంటలో లొడుగులో యుండేవి. కొన్నియెడ్లకు మువ్వలుండేవి. బండి తోలేవాడు సామేదాగా వట్టిగడ్డివేసుకు తొట్టిలో కూర్చునేవాడు. తోలేవాడే కాదు. ఎడ్లబండీ దానంతటదే నడిచేది. అలాంటిబళ్ళే కనపడవు ఇప్పుడెక్కడా!